

# సొంత సంపాదన

నండూరి వెంకట సుబ్బారావు

వేణు ఆరోజు ఉత్సాహంగా వున్నాడు. అసలు వేణు స్వభావమే అంత. సంతోషమొచ్చినా, దుఃఖమొచ్చినా వాణ్ణి పట్టలేం. దేన్నయినా సాధించి తీర్గాలనే పట్టుదల. సాధిస్తే మహదానందం, లేకుంటే ఘోర నిషాదం.

అందుకనే వేణు అమిత సంతోషంగానో, చిరచిరలాడుతూనో కనబడని రోజులు తక్కువ. ఇవాళ వేణు చాలా సంతోషంలో వున్నాడు. ఎందుకంటే వాడు వంద రూపాయిలు సంపాదించాడు. రూపాయిలూ, వందలూ వాడికి కొత్తేమీ కాదు. ఆమాటకొస్తే వాడి పాకెట్ మనీనే మూడంకెలలో వుంటుంది. డిగ్రీ చదువుతున్న వాడి నెలఖర్చు, ఇంట్లో ఇతరుల పాకెట్‌మనీ కూడా కలుపుకొని అప్పడప్పడూ అయిదారు వందలు దాటుతుందని అనధికార వర్గాల భోగట్టా. అయితే ఈ వంద రూపాయిల సంగతే వేరు. వీటిని వాడు సంపాదించాడు. స్వయంగా కష్టపడి! ఆ కథేమిటంటే ...

వేణూకొక అక్కా, తమ్ముడు. తమ్ముడు వాసు అన్ని విషయాలలో తమ్ముడే కాని అక్క వాణి మాత్రం చాలా విషయాలలో అక్కే. దానితో ఎప్పడూ తనదే పైచేయిగా వుండాలనుకొనే వేణూకూ, ఆమెకూ క్షణం పడేది కాదు. ఒకర్నొకరు డామినేట్ చేద్దామని ప్రయత్నం చేస్తుండేవారు. ఆ ప్రయత్నాలు ఎప్పడూ ఆరోగ్యకరమైన హద్దులు దాటనందునా, "స్పర్థయేవ వర్థతే విద్యా" అయినందునా ఇంట్లోవారికి ఇబ్బంది కలిగించలేదు. పైగా సరదాగా కూడా వుండేవి. తమ్ముడు వాసుకయితే మరీనూ. వాడికి వీళ్ళిద్దరి పోటీ ఆశ్చర్యంగానూ, కొండొకచో ఆనందంగానూ కూడా వుండేవి.

సరే! ఆవేళ అందరూ కలసి డైనింగుటేబిల్ దగ్గర కబుర్లు చెప్పకొంటూ భోజనం చేస్తున్నారు.

"టైము తొమ్మిదిన్నర దాటింది టి.వి. పెట్టరా" అన్నాడు వేణు.

"టైము తొమ్మిదిన్నర కాదు. ఫైవ్ టు టెన్నయింది. వార్తలయిపోయి వుంటాయిలేరా" అంది వాణి.

"వార్తలయిపోయినా ముఖ్యాంశాలు వుంటాయిగాని పెట్టరా" అన్నాడు వేణు.

వాసు టి.వి. పెట్టాడు. వేణూ, వాణిలిద్దరూ కరక్టే. వార్తలయిపోవస్తున్నాయి. వెదర్ రిపోర్టు చెపుతున్నారు. టెంపరేచర్ టేబిల్‌లో హైద్రాబాదు టెంపరేచర్ 10 డిగ్రీలు కనబడింది.

"ఈ సంవత్సరం మరీ చలిగా వుందిరా" స్వగతంలా అంది వాణి.

"అబ్బా! ఈ చలిదేముందిలే. అదే మేం నిరుడు నైనిటాల్ వెళ్ళినప్పడయితేనా?" అందుకొన్నాడు వేణు. వాడు ఎన్.సి.సి. క్యాడెట్ కావడంతో చాలా ఊళ్ళు తిరిగాడు క్యాంపుల పేరుతో.

"చెప్పావులే గొప్ప. నేనివాళ చలి గురించి మాట్లాడుతుంటే, నువ్వు నైనిటాల్, నాగార్జునసాగర్ అంటావేమిటి?" విసుక్కొంది వాణి.

"మహాతల్లీ, ఇందుమూలంగా నేను తెలియజేసేదేమనగా, మీలా ఇంట్లో కూర్చొనే ఆడాళ్ళకేగాని, మాలాంటి నవయువకులకు చలీ, గిలీ లెక్కుండవు అని" నాటకీయ ఫక్కీలో అన్నాడు వేణు.

"మాటలు కోటలు దాటుతాయ్, చేతలు గడపలు దాటవని మనలాటివారి గురించే చెప్పింది. అంతగా చలీ గిలీ పట్టింపులు లేనివాడవయితే ఏదీ, మన కుండలో నీళ్ళతో స్నానం చెయ్యి చూద్దాం" సవాల్ చేసింది వాణి.

"చేస్తాను. ఎంత పందెం?"

"వంద రూపాయిలు"

అంతే. వేణూ ఇక మాట్లాడలేదు.

భోజనం గబగబ ముగించి టవల్ కట్టుకోవడం, కుండలో నీళ్ళు బకెట్‌లోకి వంపుకోవడం, బాత్‌రూమ్‌లోకెళ్ళి స్నానం చేసిరావడం క్షణాలలో జరిగిపోయాయి.

వాణికి నోటమాట రాలేదు. ఫ్రిజ్‌లో నీళ్ళకన్నా చల్లగా వున్న ఆ నీళ్ళతో వాడెలా స్నానం చేసి రాగలిగాడో ఆమెకు అర్థం కాలేదు. 'మొండి వెధవ' అనుకొంది. అయినా స్థితప్రజ్ఞురాలు కనుక మారు మాట్లాడకుండా వంద కాగితం తీసి అక్కడ పెట్టింది.

కళ్ళెగరేసి ఆ కాగితం అందుకొంటూ, "మా మాటలే కాదు, చేతలు కూడా కోటలు దాటుతాయి" అన్నాడు వేణు.

* * * * *

అదీ సంగతి. ఇక వేణు సంతోషానికి పట్టపగ్గాలెందుకు వుంటాయ్?

తను పందెం గెలిచాడు. మామూలుగావా! అక్కయ్య నోరు మూయించి మరీ. చిన్నా చితకా పందెమా? వంద రూపాయిలు! 'మొత్తం మీద ధైర్యంగా పందెం కాయడం మంచిదే అయ్యింది. కొంచెం కష్టపడితే పడ్డాను కానీ' అనుకొన్నాడు. పక్కమీద అటునుండి ఇటు దొర్లుతూంటే జేబులో వంద కాగితం గరగరలాడింది. చేతిలోకి తీసి చూసుకొన్నాడు. బెడ్‌లైటు వెలుగులో కొత్త కాగితం మెరుస్తోంది. 'నా సంపాదన' అనుకొన్నాడు.

"స్వీట్లు కొని ఇంట్లోనా, ఫ్రెండ్స్‌కీ పార్టీ ఇస్తే? అబ్బే! నిమిషాలలో కరిగిపోతాయ్. స్వీట్లతోపాటు రూపాయిలూనూ. తన కష్టం అంత తేలికగా ఖర్చయిపోవడమా! ఏదయినా పుస్తకం కొంటేనో? పుస్తకాల బిల్లు ఎంతయినా రిమార్కు లేకుండా శాంక్షనయిపోతుంది కాబట్టి అనవసరం. బట్టలు .. అవీ డిటో. పోనీ శశికి (గర్ల్‌ఫ్రెండ్) ఏదైనా ప్రెజెంట్ చేస్తే? ఆ! ఏం ప్రెజెంటు లెద్దూ, ఇష్టటికయిన సినిమాలూ, షికార్లూ, ప్రెజెంట్లు చాలవు కనుకనా? మొన్ననే పుస్తకం పేరు చెప్పి తీసుకొన్న డబ్బుతో వ్యానిటీబ్యాగు కూడా ప్రెజెంట్ చేశాను"

ఇలా వేణు ఆలోచనలు పరిపరివిధాల సాగిపోయినాయి. ఎప్పుడు నిద్రపోయాడో, ఎప్పుడు తెల్లారిందో తెలియదు. ఏ పని చేస్తున్నా ఆ ధ్యాసే. ఇలా చేస్తే బావుంటుందేమో అనిపిస్తుంది. మళ్ళీ తన సంపాదన ఇంత తేలికగా ఖర్చు చేయడమా? అనిపిస్తుంది. ఏదో ఒకటి చేయాలి. అది గొప్పగా, దర్జాగా వుండాలి. తనకు మాత్రమే ఉపయోగపడాలి. వంద రూపాయిలకు ఏం వస్తాయిలే అన్న ఆలోచన కూడా రావడంలేదు. ఉదయమే అక్క మొహం చూడగానే వంద రూపాయలే గుర్తొచ్చాయి. "మన సంగత్తెలీక మనతో పందెం కాసింది. ఈపాటికి ఏడ్చుకొంటూ వుంటుంది. దీనికసలే డబ్బంటే జాగ్రత్త జాస్తి" అనుకొన్నాడు. కాలేజీలో ఫ్రెండ్స్ గుంపు కనబడింది. "హాయ్!" అన్నాడుగానీ, వాళ్ళెక్కడ క్యాంటీను ప్రోగ్రామో, సినిమా ప్రోగ్రామో వేస్తారని భయం పీకుతూనే వుంది. కాసేపు వుండి తలనెప్పిగా వుందని చెప్పి తప్పుకొన్నాడు. "అమ్మో! ఎవడికన్నా వెధవయిడియా వచ్చిందంటే తన కష్టానికి రెక్కలొచ్చి హుష్‌కాకి అయిపోదూ!"

సాయంత్రం ఫుట్‌పాత్‌పక్కన నడుస్తుంటే అక్క ఎన్నాళ్ళ నుండో కొనాలని వెదుకుతున్న 'అమరావతి కథలు' సెకండ్‌హాండ్ బుక్‌స్టాల్లో కనబడింది. అబ్బే కొనబుద్ధికాలే. "తన సంపాదన". ఇంకా వాసు చాన్నాళ్ళనుంచీ కొనాలనుకొంటున్న మోడల్ హాటూ, అమ్మ ఆంటీ వాళ్ళింట్లో చూసి ముచ్చటపడిన సాసరుసెట్టూ కూడా కనబడ్డాయి. కానీ "అబ్బే! వాటితో మనకేమీ సంబంధం లేదు" ఇలా ఈ ఆలోచన తెగనే లేదు. రెండు రోజులు గడిచాయి. రోజు గడిచినకొద్దీ ఎవరివంక చూసినా ఆ వందరూపాయిలు వృధాగా ఖర్చు చేయించాలని చూస్తున్నట్టే కనబడసాగారు. మనసు ఏ విషయం మీదా నిలవడంలేదు. ఏం చేస్తున్నాడో, ఎలా చేస్తున్నాడో తెలియకుండానే చాలా పనులు చేశాడు.

* * * * *

ఆరోజు డైనింగు టేబిల్ దగ్గర కూర్చుని భోజనం చేస్తూ టేబిల్ మీద మూతపెట్టి వున్న పొడుగాటి గ్లాసు చూసి "ఏమిటిది" అన్నాడు.

"గులాబ్‌జాంలే తినగా మిగిలినవి అందులో పెట్టాం."

అప్పుడుగానీ గుర్తుకి రాలేదు వేణుకి. ఇంట్లో పొద్దున గులాబ్‌జాం చేసినట్టూ, తను కూడా తిని తీపెక్కువయింది అనుకున్నట్టూ.

"అవును కదూ! మర్చేపోయా, చాలా మిగిలినట్టున్నాయే?" యథాలాపంగా మూతతీసి చూశాడు. పదిహేనుపైనే జామూన్లు మిగిలినట్టున్నాయ్.

"మిగిలితే రేపు తినొచ్చులే. ఇప్పుడు కొంపలేం మునిగినాయ్" అంది వాణి.

"ఆ ఇవాల్టికే స్వీటు ఎక్కువయింది. రేపు ఏం తినగలం బాబూ" అన్నాడు వేణు.




రెండుకే మొహం మొత్తితే" వదలలేదు వేణు.

"నీ సంగతి అంతా చిత్రం బాబూ నేనయితే ఓ డజను తేలిగ్గా తినగలను" ధీమా వ్యక్తం చేసింది వాణి.

"అంత తేలిక కాదులే" అంటూంటే వేణూకి ఓ కొత్త ఆలోచన వచ్చింది. 'ఈసారి కూడా పందెం కాస్తే ఇంకో వంద సంపాదించొచ్చులా వుంది. ఎంత స్వీటు తినగలిగేవారైనా ఇన్ని జామూన్‌లు ఒక్కసారే తినలేరు' ఇలా అనుకొని "నువ్వు తినగలనని నిజంగా అనుకొంటే పందెం కాద్దామా?" సాగదీశాడు. "ఎంత?" అడిగింది

"స్వీటు అంత ఎక్కువేం లేదే?" అంది వాణి.

"లేకపోవడమేమిటి? ఒకటి భావరహితంగా.

"వంద రూపాయిలు" తడుముకోలేదు వేణు.

వాణి వెంటనే భోజనం ముగించి, చెయ్యికడుక్కొని స్పూనుతో తాపీగా జామూన్‌లు తినడం ప్రారంభించింది. చూస్తుండగానే జామూన్‌లు మాయం కాసాగాయి. వేణు ముఖంలో రంగులు వేగంగా మారసాగాయి. 'రాక్షసి తినేసేలా వుందే' అనుకొన్నాడు.

కొంచెం కష్టపడినా మొత్తంమీద గ్లాసు ఖాళీ చేసింది వాణి.

అప్పుడు చూడాలి వేణు ముఖం. ఏడుపొక్కటే తక్కువ. అదే ముఖంతో వంద రూపాయిలు సమర్పించుకొని గదిలోకెళ్ళి తలుపులు బిడాయించుకొన్నాడు.

'వంద రూపాయిలు! ఎంత తేలికగా కొట్టేసింది' మంచంమీద అసహనంగా అటూ, ఇటూ దొర్లాడు. ఏమిటో గట్టిగా తగిలింది. ఏమిటా అని చూశాడు. దిండుకింద టెక్స్ట్ బుక్. ఇది ఇక్కడ ఎందుకుంది? అనుకుంటూ చూశాడు. అప్పుడు గుర్తొచ్చింది రేపు ఉదయం కాలేజీలో ఇంటర్నల్స్ వున్న విషయం. వాటికి ప్రిపేరవుదామని పెట్టుకొన్న పుస్తకం కదూ ఇది? ఎలా మర్చిపోయాడు తను? అప్పన్లే ఈ రెండ్రోజులూ తనకేం గుర్తుంది కనుక. ఆ వంద రూపాయిలూ ఏం చెయ్యాలా అన్న ఆలోచనే సరిపోయింది. అబ్బ ఎంత పనిచేసింది? "సొంత?!" సంపాదన. 'ఒక్క పదినిమిషాల కష్టానికే తను ఇంత జాగ్రత్తపడి, ఇంత స్వార్థంగా ఆలోచించాడే? మరి అమ్మానాన్నల డబ్బు విలాసాలకు ఖర్చు పెట్టినప్పుడు' ఈ ఆలోచనతో వేణూకు షాక్ తగిలినట్టయింది.